RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 14 । ఆగస్టు । 2026

# ఏఐసీసీ ఇంఛార్జ్ కార్యదర్శితో టీపీసీసీ జనరల్ సెక్రటరీ వన్-టు-వన్ భేటీ

**పార్టీ పనితీరు, ఎస్ఐఆర్ కార్యక్రమంపై చర్చ**

**సీతారాములు కృషిని ప్రత్యేకంగా అభినందించిన సచిన్ సావంత్**



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పనితీరును సమీక్షించేందుకు గత రెండు రోజులుగా గాంధీ భవన్‌లో ఏ ఐ సీసీ తెలంగాణ ఇంఛార్జ్ కార్యదర్శి సచిన్ సావంత్ టీపీసీసీ జనరల్ సెక్రటరీలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములుతో సచిన్ సావంత్ వన్-టు-వన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీతారాములు తాను జనరల్ సెక్రటరీ బాధ్యతలు చేపట్టిన తరువాత 14 నెలల కాలంలో 26 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌గా చేసిన కృషిని వివరించారు. అలాగే ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బిఎల్ఏ , బీ ఎల్ ఓ మరియు సూపర్‌వైజర్లతో సమన్వయం చేసి విజయవంతంగా పూర్తి చేసిన వివరాలను తెలిపారు. సచిన్ సావంత్ సీతారాములు పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ఆయన కృషి అవసరమని సూచించారు.

# సెంట్రల్ వర్క్‌షాప్‌ను సందర్శించిన డైరెక్టర్ తిరుమల రావు

**ఉత్పాదకత, నాణ్యత, లాభదాయకత పెంపుపై దృష్టి సారించాలి**





కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సెంట్రల్ వర్క్‌షాప్‌ను సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫౌండ్రీ సెక్షన్, ఫేబ్రికేషన్, మెషిన్ షాప్ మరియు క్వాలిటీ విభాగాలను పరిశీలించారు. పనుల పురోగతి, ఉత్పత్తి సామర్థ్యం, నాణ్యతా ప్రమాణాలపై అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెంట్రల్ వర్క్‌షాప్ సంస్థకు కీలకమైన విభాగమని, దీనిని మరింత అభివృద్ధి చేసి ఉపరితల, భూగర్భ గనులు మరియు సీహెచ్‌పిలకు అవసరమైన పరికరాలు తయారు చేసి అధిక లాభాలు సాధించాలని పేర్కొన్నారు. రక్షణ, నాణ్యతలో రాజీపడకుండా ఉత్పాదకత పెంచుతూ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం (ఈ, ఎం) కే.రామ్ మోహన్, డిజిఎంలు దర్భ శ్రీనివాస్, కే.వేలాద్రి, ఎస్ఈ ఆర్.కేశవ రావు, డివై.ఎస్ఈలు పి.నాగేశ్వర రావు, వెంకట రాజు, జేఈలు, జేటీఓ, జేఎస్ఓ, ఏఐటీయూసీ ప్రతినిధి నరేశ్, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం

**ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న**




మధిర, (తెలంగాణ వాణి)

ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రత, హక్కులు, సంక్షేమం కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పోరాడుతోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అన్నారు. బుధవారం మధిర డిపోను సందర్శించిన ఆయనకు కార్మికులు ఘన స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, బీడబ్ల్యూఎస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, పని భారాలు తగ్గించడం, మహిళా కార్మికుల రక్షణ తదితర డిమాండ్ల సాధనకు పోరాడుతున్నామన్నారు. రాబోయే గుర్తింపు ఎన్నికల్లో బస్సు గుర్తుపై ఓటేసి ఎంప్లాయిస్ యూనియన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బెజవాడ రవిబాబు, ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పాటి అప్పారావు, రీజియన్ అధ్యక్షులు బి.ఎస్.రెడ్డి, రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.అరుణకుమారి, సహాయ కార్యదర్శి ముదిశెట్టి రామచంద్రరావు మధిర డిపో అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, కార్యదర్శి షేక్ నాగుల్ మీరా,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గూడెంలో డా. జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



**మొక్కలు నాటి, అన్నదానం చేసిన కొత్తగూడెం ఏరియా ఐఎన్ టీయూసీ నాయకులు**

కొత్తగూడెం సింగరేణి ( తెలంగాణ వాణి)

ఐఎన్ టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డా. శ్రీ జనక్ ప్రసాద్ 74వ జన్మదిన వేడుకలను గురువారం కొత్తగూడెం ఏరియా ఐఎన్ టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్ టీయూసీ నాయకులు కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో మొక్కలు నాటారు. అనంతరం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదురుగా ఉన్న జ్యోతి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులు, చిన్నారులకు పంపిణీ చేశారు. అనాథాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డా. జనక్ ప్రసాద్ సింగరేణి ఉద్యోగుల పక్షాన నిలబడి యాజమాన్యంతో చర్చలు జరిపి ఎన్నో హక్కులు సాధించిపెట్టారని కొనియాడారు. ఇటీవల ముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడి తాడిచర్ల-2 బ్లాక్, మణుగూరు డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించేలా కేంద్ర మంత్రులతో చర్చించారని గుర్తు చేశారు. ఆయన రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీయూసీ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరావు, సెంట్రల్, బ్రాంచ్ నాయకులు ఎం. కొమరయ్య, విప్లవ కుమార్, పోశం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య, చిలుక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎం.డి. సత్తార్ పాషా, కే. నట్రాజ్, సి. హెచ్. సాగర్ తదితర నాయకులు, ఉద్యోగులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గనులు, ఖనిజాల సవరణ బిల్లు-2026కు బీఆర్ఎస్ మద్దతు

**రాష్ట్రాల హక్కులు, సమాఖ్య స్ఫూర్తి పరిరక్షించాలి : ఎంపీ వద్దిరాజు**

**కోయగూడెం, మణుగూరు, శ్రావణపల్లి గనులను సింగరేణికి కేటాయించాలి**



కొత్తగూడెం సింగరేణి, ( తెలంగాణ వాణి)

పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, స్వచ్ఛ ఇంధన సాంకేతికతలకు ఖనిజ సంపద వెన్నెముక అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాజ్యసభలో గురువారం గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు-2026పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. పారదర్శకమైన, స్థిరమైన గనుల విధానం దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమన్నారు. ఈ బిల్లు ద్వారా గనుల రంగంలో పన్నులు, సెస్‌లు, రుసుముల్లో ఏకరూపత వస్తుందని, బహుళ పన్నుల భారం తగ్గి పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. అదే సమయంలో ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల ఆర్థిక హక్కులు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. గనుల తవ్వకాల వల్ల పర్యావరణ పరిరక్షణ, పునరావాస భారాన్ని రాష్ట్రాలే మోస్తున్నాయని, వాటి ఆదాయ హక్కులు పరిరక్షించాలని కోరారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో గనుల అనుమతుల ప్రక్రియను సరళీకృతం చేసి ఖనిజ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించిందని గుర్తుచేశారు. తాడిచర్ల బొగ్గు గనిని సింగరేణికి అప్పగించినందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వద్దిరాజు, కోయగూడెం, మణుగూరు, శ్రావణపల్లి గనులను కూడా సింగరేణికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల వేలాది మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. శాస్త్రీయ ఖనిజ అన్వేషణ, పర్యావరణ హిత తవ్వకాలు, విలువ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి అవసరమని పేర్కొంటూ పెట్టుబడుల ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ, రాష్ట్రాల హక్కుల మధ్య సమతుల్యత పాటించాలనే షరతుతో ఈ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తున్నట్లు ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# జయశంకర్ గ్రౌండ్ నందు కొత్తగా నిర్మిస్తున్న క్వార్టర్స్‌ను కార్మికులకు త్వరగా కేటాయించాలి

**- కొత్తగూడెం ఏరియా జిఎంకు వినతి పత్రం ఇచ్చిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ గౌతమ్‌పూర్ ఏరియాలో ఉన్న సి టైప్, బి- క్లాస్, ఎన్.సి టైప్, ఎన్.బి టైపు, మరియు ఏ.క్లాస్ క్వార్టర్స్ ను కార్మికులకు త్వరగా కేటాయించాలని ఐఎన్ టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ విజ్ఞప్తి చేశారు. అయితే ఈ విషయంపై గతంలోనే రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే తద్వారా కౌన్సిలింగ్లో ఉద్యోగులకు ఇచ్చే విధంగా కృషిచేసిన సింగరేణి యాజమాన్యానికి ఐఎన్టియుసి యూనియన్ ద్వారా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రస్తుతం రుద్రంపూర్ నందు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ పక్కన నిర్మిస్తున్న కొత్త క్వార్టర్స్ ను త్వరగా కార్మికులకు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ విషయమై గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ను కలిసి వినతి పత్రాన్ని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అందజేశారు. అలాగే ఐఎన్టీయూసీ నాయకులు ఇప్పుడు ప్రస్తుతం టి-టు టైప్ క్వార్టర్స్ కిందవి కౌన్సిలింగ్ ద్వారా పైన ఉన్నవి,నాన్ కౌన్సిలింగ్ ద్వారా ఇప్పటివరకు ఇస్తున్నారని, అలా కాకుండా టి-టు టైప్ అన్ని క్వార్టర్స్ లను నాన్ కౌన్సిలింగ్ ద్వారా ఇచ్చినట్లయితే క్వార్టర్స్ లో కార్మికులు వారి కుటుంబాలు నివసించినట్లయితే క్వార్టర్స్ శుభ్రంగా ఉండడంతో పాటు ఏరియాలో మంచి వాతావరణం ఏర్పడుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఇప్పుడు ప్రస్తుతం ఇస్తున్న ఏ- క్లాస్ టైప్ , బి- క్లాస్ టైప్ సి- క్లాస్ టైప్ క్వార్టర్స్ ను అన్ని క్యాటగిరీల ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూడాలని సూచించారు. ఆ క్వార్టర్స్ లలో ఎవరూ లేకపోయేసరికి శిథిలావస్థకు చేరుకొని పడిపోయే పరిస్థితిలో ఉన్నాయని, కావున కార్మికులు, కార్మిక కుటుంబాలు శుభ్రంగా చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. క్వార్టర్స్ త్వరగా కార్మికులకు ఇచ్చే విధంగా చూడాలని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగిందిని వివరించారు. అయితే ఈ జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలియజేసి నట్లు వివరించారు

# కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం




**ఏరియా స్టోర్స్ కార్మికులను కలిసిన నూతన బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య ఘనంగా సన్మానించిన కార్మికులు**

కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా నూతన బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య అన్నారు. గురువారం కొత్తగూడెం ఏరియా స్టోర్స్‌ను సందర్శించి కార్మికులను కలిశారు. నూతనంగా బ్రాంచ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గట్టయ్యకు ఏరియా స్టోర్స్ కార్మికులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గట్టయ్య అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్టోర్స్‌లో అవసరమైన మేరకు మ్యాన్‌పవర్‌ను పెంచాలని, కార్మికులకు ప్లేడేలు, పీహెచ్‌డీలను పెంచడంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనంతరం ఏరియా స్టోర్స్ డీజీఎం మైనేని శ్రీనివాసరావును గట్టయ్య మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. స్టోర్స్‌లో పని పరిస్థితులు, సిబ్బంది కొరత, కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ఏఐటీయూసీ రాజీపడే ప్రసక్తే లేదని గట్టయ్య స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం యూని యన్ నిరంతరం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే పెండింగ్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్,ఆర్.సి. హెచ్.పి పిట్ కార్యదర్శి సురేందర్,ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి,కమల్(శ్రీనివాస్) , ఎస్ అండ్ పి సి పిట్ కార్యదర్శి రాంబాబు ,నాయకులు రాజాలపూడి సాంబమూర్తి ,,అవినాష్,వేముల నరేష్, లికిత్, సాగర్,సురేష్,రాజేష్,మెయిన్,గావిని నాగరాజు, పడాల కృష్ణ,డి ఎల్ ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జైత్రామ్‌కు మెరుగైన వైద్యం అందించాలి: ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడిన మున్సిపల్ మల్టీపర్పస్ కార్మికుడు భూక్యా జైత్రామ్ ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు ఖమ్మంలోని మమత జనరల్ ఆస్పత్రిలో పరామర్శించారు. జైత్రామ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, నిపుణులతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితుడి కుటుంబానికి అండగా ఉంటామని, జైత్రామ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సామ్రాజ్యవాదుల పట్ల సింహస్వప్నం కాస్ట్రో

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన క్యూబా విప్లవ నాయకుడు ఫైడల్ కాస్ట్రో సింహస్వప్నమని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక మంచికంటి భవన్లో కాస్ట్రో శత జయంతి కార్యక్రమం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగింది. కాస్ట్రో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆర్థిక దిగ్బంధనాలు ఎదుర్కొన్నా క్యూబాను అభివృద్ధి చేసిన ధీశాలి కాస్ట్రో అని, సిఐఎ 634 సార్లు హత్యా ప్రయత్నాలు చేసినా లొంగలేదని కొనియాడారు. కరోనా సమయంలో 150 దేశాలకు క్యూబా వైద్యులను పంపి సేవలు అందించడం కాస్ట్రో స్ఫూర్తికే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, కే. బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు గణేష్ ఉత్సవ సమితి సమావేశం

**వి.హెచ్.పీ. జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్**

కొత్తగూడెం (తెలంగాణ వాణి)




విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఈనెల 15న సాయంత్రం 5 గంటలకు వివేకానంద విద్యాలయం, భజన మందిరం రోడ్డులో సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, టౌన్ అధ్యక్షులు వందనపు శ్రీధర్ తెలిపారు. గణేష్ మండపాల నిర్వా హకులు, వి. హెచ్.పీ. కార్యకర్తలు, ఆసక్తి ఉన్నవారు హాజరై సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

# జేబీపీ పోరాటంతో డీపీఆర్ టెండర్ రద్దు

**జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**




పాల్వంచ (తెలంగాణ వాణి)

కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) చేపట్టిన పోరాటంతో డీపీఆర్ టెండర్ రద్దు కావడం ప్రజా పోరాట విజయమని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టెండర్ రద్దుతో అధికారులు చేతులు దులుపుకోకుండా, అవినీతి ఆరోపణ లు ఎదుర్కొంటున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ధన దుర్వినియోగాన్ని అడ్డుకునే వరకు జేబీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లి కార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పాల్వంచ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు నిట్టా నర్సింహా, శంకర్ పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 14 । ఆగస్టు । 2026

## ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా డీఎల్ఎస్ఏ అవగాహన కార్యక్రమం




**ఖమ్మం, ఆగస్టు:13 (తెలంగాణ వాణి):**
ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి.ఎల్.ఎస్.ఎ), ఖమ్మం ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి, ఖమ్మం లో అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి.దేవి మాట్లాడుతూ, అవయవదానం ద్వారా మరణానంతరం కూడా విలువైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని,అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అవయవదానం చేయదలచిన వారు నమోదు చేసుకునే విధానం, అవయవదానానికి సంబంధించిన సమ్మతి, చట్టపరమైన అంశాలు మరియు పాటించాల్సిన విధివిధానాలను వివరించారు. అవయవదానం పూర్తిగా స్వచ్ఛందంగా, చట్టబద్ధమైన ప్రక్రియలో జరగాలని, అవయవాల అక్రమ వ్యాపారాన్ని చట్టం నిషేధిస్తుందని తెలిపారు.అవయవదానంపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా అవసరమైన రోగులకు కొత్త జీవితాన్ని అందించవచ్చని,యువత కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ నరేందర్,వైద్య సిబ్బంది,శిక్షణ పొందుతున్న విద్యార్థులు,డీఎల్ఎస్ఏ ప్యానల్ న్యాయవాదులు,పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు..

## చిన్నారి మహేష్‌కు 'మీకోసం మేమున్నాం' టీం ఆర్థిక చేయూత



**చర్ల, ఆగస్టు 13 న్యూస్(తెలంగాణ వాణి):**
చర్ల మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన గగనం రాజు కుమారుడు గగనం మహేష్ (10) చిన్న వయసులోనే కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్నాడు. అనంతరం ఏర్పడిన అనారోగ్య సమస్యలతో పాటు యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర సమస్యలతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్‌కు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు 'మీకోసం మేమున్నాం' టీం ముందుకు వచ్చింది. సంస్థ ఆధ్వర్యంలో ఫండ్ రైజింగ్ ద్వారా సేకరించిన రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం ఉదయం 11 గంటలకు చర్లలోని 'మీకోసం మేమున్నాం' కార్యాలయంలో సంస్థ కార్యవర్గ సభ్యుడు శేశెట్టి సాంబశివరావు చేతుల మీదుగా మహేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. అనుకోని కష్టాలు ఎదురైనప్పుడు పేద కుటుంబాల జీవితాలు కకావికలమవుతాయని అన్నారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందించే చిన్నపాటి సహాయం కూడా బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూనెం గౌతమి, కవ్వాల రాము, ముసలి సతీష్, దొడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన రెవెన్యూ అధికారులు

**- ఆలయ భూములను కబ్జాల నుంచి విడిపించే వరకు దీక్ష విరమించేది లేదు: కొండా చరణ్**



**చర్ల, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
చర్ల మండలంలోని శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయానికి సంబంధించిన భూములను కబ్జాల నుంచి రక్షించాలని డిమాండ్ చేస్తూ మహా రుద్రసేన ఆధ్వర్యంలో కొండా చరణ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శిబిరాన్ని గురువారం రెవెన్యూ అధికారులు సందర్శించారు. డిప్యూటీ తహసీల్దార్ దీక్షకు దారితీసిన పరిస్థితులు, డిమాండ్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు, డిమాండ్లను రాతపూర్వకంగా అందజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దీంతో కొండా చరణ్ తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ ఆలయ భూముల పరిరక్షణ విషయంలో తూతూమంత్రం చర్యలకు పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కబ్జాల నుంచి ఆలయ భూములను విముక్తి చేసే వరకు ఆమరణ నిరాహార దీక్షను విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆలయ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముందంజలో తల్లాడ గ్రామపంచాయతీ

**గ్రామ అభివృద్ధి, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి**

**తల్లాడ, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
గ్రామ అభివృద్ధి, పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ తల్లాడ గ్రామపంచాయతీ పరిధిలో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ పి. నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కే. లక్ష్మిరెడ్డి తెలిపారు.గత వారం రోజులుగా ప్రధాన రహదారులు, వీధుల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామవ్యాప్తంగా ఫాగింగ్ నిర్వహించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా పూడిక పేరుకుపోయిన కాలువలకు మరమ్మతులు చేపట్టారు.

**మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

మిషన్ భగీరథ నీటి సరఫరాలో సాంకేతిక సమస్యల కారణంగా ఎదురైన తాగునీటి ఇబ్బందులకు పరిష్కారంగా వైరా చెరువు నుంచి తల్లాడ గ్రామపంచాయతీకి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమైందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తూ పనిచేస్తున్నామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీహరి కృష్ణ, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్‌ను చిదిమేయకండి

**కార్పొరేషన్ అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు అర్హత సాధించిపెట్టా**
**డిపిఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తాం**
**విమర్శల నివృత్తికే ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశం**
**రూ.9.60 కోట్ల అవినీతి ప్రచారం అబద్ధం**
**అబద్ధపు ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు సృష్టించొద్దు అవినీతి అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవు**
**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం ఆగస్టు 14 (తెలంగాణ వాణి)**
అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా నిధులు వెచ్చించి పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఆయా పనులకు సంబంధించిన డిపిఆర్ తయారీ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు మంజూరు కానున్నాయని, పనుల అంచనాల ప్రకారమే కేంద్ర గ్రాంట్లు, రాష్ట్ర వాటా మరియు బ్యాంకుల రుణాల ద్వారా నిధుల సమీకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా లక్ష కోట్ల కేంద్ర సహాయంతోపాటు 25 శాతం కేంద్రం, 25 శాతం రాష్ట్రం, 50 శాతం బ్యాంకు రుణం ఉంటుందని, ఇందులో భాగమైన 26 మున్సిపాలిటీల్లో ఖమ్మం కార్పొరేషన్‌కు రూ.2,670 కోట్ల రుణం వస్తుండగా, కొత్తగూడెం కార్పొరేషన్‌కు రూ.600 కోట్ల రుణం అడిగామని వివరించారు. అభివృద్ధి పనుల నిధులపై కాకుండా కేవలం వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక టెండర్‌కు సంబంధించి కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని మండిపడ్డారు. రూ.600 కోట్ల అంచనా పనులకు 1.6 శాతం చొప్పున డిపిఆర్ టెండర్ ఒప్పందం కుదిరితే, అందులో ఏకంగా రూ.9.60 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో నల్గొండలో 1.6 శాతం, మహబూబ్‌నగర్‌లో రూ.1,000 కోట్ల పనులకు 1.5 శాతంతో ఇలాగే డిపిఆర్ ఒప్పందాలు కుదిరాయని గుర్తుచేశారు. ఇతర పట్టణాలు, మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానంలో టెండర్లు జారీ అయినప్పుడు లేని అవినీతి కేవలం కొత్తగూడెంలోనే ఎలా జరుగుతుందని, అక్కడ కూడా అవినీతి జరిగినట్లేనా అని నిలదీశారు. ఆరు నెలల పసిపిల్ల లాంటి కొత్తగూడెం కార్పొరేషన్‌ను పురిటిలోనే చంపాలని కుట్రలు చేస్తున్నారని, అసలు నిధులే విడుదల కాకుండా డిపిఆర్ ఫీజులో కోట్ల రూపాయల అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలన్నారు. కొందరు పనిగట్టుకొని ప్రజల్లో అపోహలు సృష్టించారని, ప్రజల్లో ఉన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేయడానికి ఆఫ్‌లైన్ డిపిఆర్ విధానాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. డిపిఆర్ శాతాన్ని 0.5 శాతానికి లేదా మరింత తగ్గించే సామర్థ్యం ఉన్నవారు ఆన్‌లైన్ టెండర్లలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. చుంచుపల్లి ఉమ్మడి పంచాయతీ 45 ఏళ్లుగా సీపీఐ అధీనంలోనే ఉందని, ప్రజాదరణ లేకపోతే తాము ఎన్నికల్లో గెలుస్తామా అని ప్రశ్నించారు. గతంలో ప్రపంచ బ్యాంకు రుణం (టీఎండీపీ) విధానాన్ని వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులు లేదా అధికారులు ఎవరైనా తప్పులకు పాల్పడినా, పేదలను మోసం చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని, అనవసర ఆరోపణలు చేస్తే వెంటాడతామని హెచ్చరించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా సంస్థలు, క్రీడా ప్రాంగణాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన వివరించారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయకులు ఎండి యూసుఫ్, మునిగడప వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, గడ్డం శాంతిప్రియ, గడ్డం వెంకటేశ్వర్రావు, నామా కీర్తి, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, ధనలక్ష్మి, దుర్గయ్య, కళావతి, శ్యామల, మంద నాగమణి, మద్దాల హరిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి



**31 పంచాయతీలో కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు**
**జిల్లా పార్టీ కార్యదర్శి మూల్పురి, ఉపాధ్యక్షులు మంద, మండల అధ్యక్షులు దేవరగట్ల, పూనెం వెల్లడి**





**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి)**
జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముమ్మరంగా కాంగ్రెస్ గ్రామ కమిటీలు నియామకం జరిగిందని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మూల్పూరి పెదబాబు, ఉపాధ్యక్షులు మందా హనుమంతు, మండల్ కమిటీ అధ్యక్షులు దేవరగట్ల ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూనెం శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని రేగళ్ల, మైలారం, బంగారు చెలక గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ఆయా గ్రామాల్లోని నాయకులకు కార్యకర్తలకు దిశ దశను నిర్దేశించారు. మండలంలోని 31 పంచాయతీలలో కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు .గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపే చేయడమే లక్ష్యంగా అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోపాటు, ఇద్దరు ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శిలు, నలుగురు కార్యదర్శులు తోపాటు 11 మందితో సామాజికంగా అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ కమిటీలను ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.త్వరలో మండల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు లోశెట్టి నాగార్జున, పైడా రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పూనెం శ్రీనివాస్ వడ్డే సతీష్, మాజీ జడ్పిటిసి రామకోటి, సర్పంచులు పూర్ణ,ధారావత రమేష్ ధారావత్ బుజ్జి, హతీరాం, మాజీ సర్పంచులు, ధరావత్ లక్ష్మణ్, రమేష్, వజ రాజు,, నారానరేష్, పాయం లక్ష్మీనరసు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలం పల్లిలో మట్టి టిప్పర్ల జోరు అధికారుల నిర్లక్ష్యమే కారణమా?



**వైరా : ఆగస్ట్ 13 ( తెలంగాణ వాణి ):**
సింగరేణి మండలం, పోలం పల్లి: పోలం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మట్టి డంపర్ల రాకపోకలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రోజంతా మట్టి డంపర్లు రయ్‌రయ్‌మంటూ అధిక వేగంతో తిరుగుతుండటంతో రోడ్ల వెంట ఉన్న ఇళ్లపై దుమ్ము, ధూళి విపరీతంగా పేరుకుపోతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మట్టి డంపర్ల వేగంతో ఇప్పటికే ప్రజలు భయాందోళనకు గురవుతున్న పరిస్థితుల్లో, సాయంత్రం వేళ పాఠశాలలు ముగించుకుని చిన్నారులు ఇళ్లకు చేరుకునే సమయంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది. ఇలాంటి సమయంలో ఏదైనా ప్రమాదం జరిగి విద్యార్థులకు హాని కలిగితే బాధ్యత ఎవరిది? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.మట్టి తవ్వకాలు, డంపర్ల రాకపోకల కారణంగా దుమ్ము, ధూళి పెరిగి వాతావరణ కాలుష్యం ఏర్పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం, భద్రతపై ఆందోళన వ్యక్తం చేసే వాతావరణ పరిరక్షణ ప్రేమికులు, ప్రజా సంఘాలు ఇప్పుడు ఎక్కడ? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకముందే సంబంధిత అధికారులు స్పందించి డంపర్ల వేగాన్ని నియంత్రించడంతో పాటు, రహదారిపై దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టి, మట్టి రవాణాకు అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొనాలి. పోలం పల్లి ప్రజల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దమ్మపేటలో 'నేను సైతం చేయూత విద్యాయాత్ర'

**'మన ఎమ్మెల్యేమన బడి' కార్యక్రమంలో పాఠశాల, అంగన్‌వాడీ, ఆసుపత్రి తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారే**







**అశ్వారావుపేట, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో 'నేను సైతం చేయూతవిద్యాయాత్ర'లో భాగంగా 'మన ఎమ్మెల్యేమన బడి' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం నిర్వహించారు.ముందుగా కొమ్ముగూడెంలోని ఎంఎంపీపీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థుల విద్యా ప్రమాణాలు, తరగతి గదుల నిర్వహణను పరిశీలించారు. తాగునీరు, వంటశాల, పారిశుధ్యం తదితర మౌలిక వసతులపై ఆరా తీశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి స్థానిక పాలన, గ్రామాభివృద్ధి పనులపై సమీక్షించారు.తదుపరి దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్‌పేషెంట్లతో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే జారే తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18వ వార్డులో పారిశుద్ధ్య పనులు ప్రారంభం



**అశ్వరావుపేట ఆగస్టు 13 (తెలంగాణ వాణి)**
అశ్వరావుపేట మున్సిపాలిటీ లో మున్సిపల్ చైర్‌పర్సన్ జూ పల్లి శశికళ, మున్సిపల్ వైస్ చై ర్‌పర్సన్ జూపల్లి రమేష్ బాబు ఆదేశాల మేరకు గురువారం18వ వార్డులో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. 18వవార్డు కౌన్సి లర్ తిరుమలశెట్టివెంకన్నబాబు ఆధ్వర్యంలో జేసీబీ సహాయం తో రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్తా చెదారం వ్యర్థాలను తొల గించి పరిసరాలను శుభ్రం చేశా రు. అదేవిధంగా డ్రైనేజీలలో పే రుకుపోయిన మట్టి, చెత్తను తొ లగిచి డ్రైనేజీ పూడిక తీత ప నులుచేపట్టారుఈ కార్యక్ర మం లో మున్సిపల్ సిబ్బంది బమ్మి డి మోహన్ స్థానికప్రజలు పాల్గొ ని పారిశుద్ధ్య పనులకు సహక రించారు ప్రజలకు పరిశుభ్రమై న ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ము న్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇటు వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

